శాసనోల్లంఘనలో మాట్లాడుతున్న అశోక్ ధావలే

సిపిఎం నాయకుడిపై తప్పుడు కేసును నిరసిస్తూ శాసనోల్లంఘన

పాట్నా : బీహార్‌లో ఒక సిపిఎం నాయకుడ్ని అక్రమంగా హత్య కేసులో ఇరికించడాన్ని వ్యతిరేకిస్తూ పార్టీ తూర్పు చంపరన్ జిల్లా కమిటీ ఈ నెల 13, 14 తేదీల్లో మోతీహరిలో శాసనోల్లంఘన కార్యక్రమాన్ని నిర్వహించింది. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు రాజమంగళ్ ప్రసాద్‌పై తప్పుడు కేసును ఖండించింది. ఈ తప్పుడు కేసును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 13, 14 తేదీల్లో శాసనోల్లంఘన నిర్వహించింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు డాక్టర్ అశోక్ ధావలే తదితరులు మాట్లాడుతూ రాజమంగళ్ ప్రసాద్, ఇతర కార్యకర్తలపై తప్పుడు కేసు నమోదు చేసిన నితీష్‌కుమార్ ప్రభుత్వం, పోలీసులపై మండిపడ్డారు.

జాతీయ వికలాంగ విధానం డ్రాఫ్ట్‌ను స్వాగతించిన ఎన్‌పిఆర్‌డి

ఇండియా న్యూస్ నెట్‌వర్క్, న్యూఢిల్లీ : హక్కుల ఆధారంగా తయారు చేసిన జాతీయ వికలాంగ విధానం డ్రాఫ్ట్‌ను జాతీయ వికలాంగుల హక్కుల వేదిక (ఎన్‌పిఆర్‌డి) స్వాగతించింది. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది.

ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మిలిటెంట్ల మృతి

శ్రీనగర్ : జమ్ముకాశ్మీర్‌లోని సోపియాన్ జిల్లాలో బుధవారం భద్రతా దళాలు జరిపిన ఎన్‌కౌంటర్‌లో లష్కరే తోయిబాకు చెందిన ఇద్దరు ఉగ్రవాదులు మరణించారు. ఈ ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన ఉగ్రవాదుల్లో ఒకరిని జాన్ మహ్మద్ లోన్‌గా గుర్తించామని కాశ్మీర్ జోన్ ఐజి విజయ్ కుమార్ తెలిపారు. కుల్గాం జిల్లాలో మే 2న బ్యాంక్ మేనేజర్‌ను హత్య చేసిన కేసులో జాన్ నిందితుడని చెప్పారు.

రష్యా ఆధీనంలో సెవెరోడొనెటెస్క్

పౌరుల తరలింపునకు తెరిచిన మానవతా కారిడార్

లివివ్ : ఉక్రెయిన్ తూర్పు నగరమైన సెవెరోడొనెటెస్క్‌లో 80శాతం భూ భాగంపై రష్యా బలగాలు పట్టు బిగించాయని ప్రాంతీయ అధికారి ఒకరు తెలిపారు. ఆ నగరం నుండి బయటకు వెళ్ళేందుకు దారితీసే మూడు వంతెనలు ధ్వంసమయ్యాయన్నారు. గాయపడిన వారిని అక్కడ నుండి తరలించేందుకు ఉక్రెయినియన్లు ప్రయత్నిస్తున్నారని ఆయన తెలిపారు. వీరిని తరలించేందుకు బుధవారం మానవతా కారిడార్‌ను తెరిచారు.

పశ్చిమ దేశాల వైఖరి ప్రమాదకరం : మెక్సికో

మెక్సికో సిటీ : ఉక్రెయిన్‌పై పశ్చిమ దేశాల విధానాన్ని మెక్సికో ఖండించింది. ఉక్రెయిన్‌కు పెద్ద మొత్తంలో అందజేస్తున్న ఆయుధాల వల్ల ఈ ప్రాంతంలో రక్తపాతం మరింతగా పెరిగే ప్రమాదముందని మెక్సికో అధ్యక్షుడు ఆండ్రెస్ మాన్యుయెల్ లోపెజ్ ఒబ్రాడర్ వ్యాఖ్యానించారు. ఆయన బుధవారం నాడిక్కడ మీడియాతో మాట్లాడుతూ, ఉక్రెయిన్ విషయంలో పశ్చిమ దేశాలు అనుసరిస్తున్న విధానం ఘోరంగా విఫలమైందని అన్నారు.

స్వాధీనత నోటీసు

ఇడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్
సిఐఎన్: U67100MH2007PLC174759
రిటైల్ సెంట్రల్ & నమోదిత కార్యాలయం: ఈడెల్‌వీస్ హౌజ్, సి.ఎస్.టి రోడ్ ఎదురుగా, కలిన, ముంబాయి 400098

అనుబంధం-IV రూల్ 8(1) స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, క్రింది సంతకందారు **ఇడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి (ఇక్కడ "ఇహెచ్‌ఎఫ్‌ఎల్" సిఫార్సు చేసిన తర్వాత), ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (చట్టం) 2002 (2002 యొక్క ఆర్డర్ 3) క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) ప్రకారం అందించబడిన అధికారాల వినియోగంతో 07.04.2021 తేదీన డిమాండ్ నోటీసు జారీ చేసి రుణగ్రహీతలను పిలుస్తూ 1) శ్రీ. జన్‌జం వెంకట్రమేష్ ("రుణగ్రహీత"), 2) శ్రీమతి. జన్‌జం రేవతి ("సహ-రుణగ్రహీత") వైడ్ లోన్ ఎకౌంట్ నెం. LVIJLAP0000018172 తిరిగి చెల్లించాల్సిన మొత్తం రూ. 53,95,923.65/- (యాభైమూడు లక్షల తొంభైఐదు వేల తొమ్మిది వందల ఇరవై మూడు రూపాయల అరవై ఐదు పైసలు మాత్రమే) 06.04.2021 నాటికి పేర్కొన్న నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు వడ్డీతో సహా.
ఆ తర్వాత, ఎడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ ఫైనాన్షియల్ అసెట్స్ ను ఎడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్‌కు సర్ఫేసీ చట్టం, 2002 యొక్క సెక్షన్ 5 కింద కేటాయించింది. 24.05.2021 నాటి అసైన్‌మెంట్ ఒప్పందానికి అనుగుణంగా ఇఆర్‌సి ట్రస్ట్ ఎస్‌సి 417 (ఇకపై "ఇఆర్‌సి"గా సూచించబడుతుంది) యొక్క ధర్మకర్తగా దాని ఓన్/ యాక్షన్. ఇఆర్‌సి ఇహెచ్‌ఎఫ్ భూమికి సంబంధించిన అన్ని హక్కుఉ, టైటిల్ మరియు ఆర్థిక ఆస్తులకు సంబంధించి ఇహెచ్‌ఎఫ్‌ఎల్ కింద అడుగుపెట్టింది, అలాగే అంతర్లీన సెక్యూర్డ్ ఇంట్రస్ట్, హామీలు, రుణగ్రహీత పొందే ఆర్థిక సహాయానికి సంబంధించి ఇఆర్‌సిలో ఉన్న ప్రతిజ్ఞలు మరియు ఇఆర్‌సి సెక్యూర్డ్ క్రెడిటార్ దాని హక్కులు అన్నింటికీ ఎక్సర్‌సైజెస్ చేస్తాయి.
రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, కింద సంతకం చేసిన, ఎడెల్వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ యొక్క ఆధీకృత అధికారి అయినందున ఇక్కడ వివరించిన ఆస్తిని చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4) సెక్యూరిటీ ఇంట్రస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని చదవబడిన 8వ నిబంధనతో ఈ జూన్ 11వ తేది 2022న స్వాధీనం చేసుకున్నారు.
సెక్యూర్డ్ అసెట్స్‌ను రీడీమ్ చేయడానికి, అందుబాటులో ఉన్న సమయాన్ని పరిగణనలోకి తీసుకుని, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8) నిబంధనలపై రుణగ్రహీత దృష్టిని ఆహ్వానించారు. ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలు ఆస్తితో వ్యవహరించకూడదని హెచ్చరిస్తున్నారు మరియు ప్రాపర్టీతో ఏదైనా లావాదేవీలు ఎడెల్వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ నుండి రూ. 53,95,923.65/- (యాభై మూడు లక్షల తొంభై ఐదు వేల తొమ్మిది వందల ఇరవై మూడు రూపాయల అరవై ఐదు పైసలు మాత్రమే) దాని పై వడ్డీతో సహా ఆస్తి యొక్క బాధ్యతకు లోబడి ఉంటుంది.

సెడ్యూల్
సెక్యూర్డ్ అసెట్ యొక్క వివరణ

ఒక మేరకు 66.3 స్క్వేర్ యార్డ్స్ లేదా 55.426 స్క్వేర్ మీ. నివాస స్థలంలో ఆర్‌సిసి రూఫెడ్ గ్రౌండ్, మొదటి, రెండవ మరియు మూడవ అంతస్తు భవనంతోపాటు అన్ని సౌలభ్యాలు మరియు ఫిక్చర్స్ దాని పరిస్థితికి అనుబంధించబడిన వార్డు నెం.4, బ్లాక్ నెం.2, ఎన్.టి.ఎస్.నెం 75, మున్సిపల్ వార్డు నెం.7, పాత మూల్యాంకనం నెం. 3639, ప్రస్తుత మూల్యాంకనం నెం. 5198, పాత డో.నెం.7/139, ప్రస్తుత డో.నెం. 9-50-9 లో ఉన్న సుంకర భాస్కరరావు వీధి యొక్క కార్నర్ ప్లాట్, నాగోటి, సింహాచలం పాత్రుడు వీధి కుమ్మరి వీధి కొత్తపేట, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, విజయవాడ జిల్లా, రిజిస్ట్రీ కృష్ణాజిల్లా లో ఉన్న కట్టుదిట్టమైన: తూర్పు: 2వ లేన్ సుంకర భాస్కరరావు వీధి 15.2, పడమర: 3వ లేన్ నగోటి సింహాచలం పాత్రుడు వీధి, దక్షిణం: జన్‌జనం సుధాకర్ యొక్క ఆస్తి, ఉత్తరం: కుమ్మర వీధి.

ప్రదేశం: విజయవాడ
తేది: 11.06.2022

సం/- అధీకృత అధికారి
ఇడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్

కన్నావారితోట శాఖ,
96-1-95, మెయిన్ రోడ్, నగరంపాలెం, కన్నావారితోట,
గుంటూరు, ఆంధ్రప్రదేశ్. ఫోన్: +91 863 2216530

అమ్మకంకు సంబంధించి రుణగ్రహీతకు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 6(2)/8(6))

ఫ్రం, శ్రీ బిస్వరంజన్ దేహురి, అధీకృత అధికారి, చీఫ్ మేనేజర్ (పట్టాభిపురం-యుబిఐ)
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, 2002 యొక్క చట్టం 54 క్రింద
యుబిఐ పట్టాభిపురం శాఖ అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (2002 యొక్క చట్టం 54 క్రింద)
టు: **1. శ్రీ రామిశెట్టి శ్రీనివాస రావు** తండ్రి రామిశెట్టి జగన్నాధ రావు, డోర్ నం.08-12-02, కొండర్లపేట్, నర్సారావుపేట్, గుంటూరు జిల్లా-522601.
2. శ్రీ రామిశెట్టి సుబ్బా రావు తండ్రి రామిశెట్టి జగన్నాధ రావు, డోర్ నం.08-12-02, కొండర్లపేట్, నర్సారావుపేట్, గుంటూరు జిల్లా-522601.

విషయం: ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్ (చట్టం 54 ఆఫ్ 2002) క్రింద, గతంలో ఆంధ్రా బ్యాంక్, ఇప్పుడు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు బకాయి మొత్తాల రియలైజేషన్ కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

ఏదైతే, సెక్షన్ 13(2) క్రింద తేది.11.08.2021 నాటి డిమాండ్ నోటీసు ద్వారా నాచేత/బ్యాంకుచేత అనేక పర్యాయాలు కోరినప్పటికీ మీ నుండి బకాయి మొత్తాలను చెల్లించుటలో మీరు డిఫాల్టిచెందారు. పై చట్టం క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించు, 29.03.2002 న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనంచేసుకున్నాను. ఆస్తిని స్వాధీనంచేసుకున్నప్పటికీ, గతంలోని ఆంధ్రా బ్యాంక్, ఇప్పుడు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు మీ నుండి బకాయి మొత్తాలను మీరు చెల్లించలేదు. దాని కారణంగా, ఈ ప్రకటన తేది నుండి 30 రోజుల తరువాత బహిరంగ వేలం/ఇ-వేలం ద్వారా మరియు రూ.31,90,000/- (రూపాయలు ముప్పై ఒక లక్షల తొంబై వేలు మాత్రమే)ల రిజర్వుధరకు అధికానికి దిగువ పేర్కొన్న ఆస్తిని విక్రయించుటకు ఆవశ్యకత ఏర్పడింది. వేలం తేది మరియు సమయం మరియు సర్వీస్ ప్రొవైడర్ వివరాలు అమ్మకపు ప్రకటన ద్వారా తెలియజేయబడుతుంది ఏదైతే విడిగా జారీచేయబడుతుంది, మరియు ఆస్తిని ఎవరిదైతే గరిష్ట ఆఫర్ కలిగియుంటుందో అట్టి వ్యక్తికి విక్రయించబడుతుంది, ఆస్తిని బ్యాంకు మరియు ఆసక్తిగల కొనుగోలు దారు ఆమోదిత నియమాలు& నిబంధనల ప్రాతిపదికన, ప్రైవేట్ అమ్మకం ద్వారా కూడా లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు పొందుట ద్వారా కూడా విక్రయించబడుతుంది. ఒకవేళ మీరు ఎవరికైనా ప్రైవేట్ అమ్మకం ద్వారా లేదా కొటేషన్లు పొందుట ద్వారా విక్రయించబడు అట్టి ఏవేని ప్రతిపాదన కలిగియున్నట్లైతే దానిని మీరు ప్రకటన స్వీకరణ తేది నుండి 7 రోజుల్లోగా నాకు తెలియజేయవచ్చును.
విఫలం చెందిన ఏదైతే, మీరు అట్టి ప్రతిపాదన ఏదీ కలిగిలేరని భావించి మరియు నేను కొటేషన్లు ఆహ్వానించుట/టెండర్లు/బహిరంగ వేలం/ఇ-వేలం/ప్రైవేట్ ట్రీటి ద్వారా ఆస్తిని అమ్మకానికి ముందుకుసాగుతాను. సెక్యూర్డ్ అసెట్స్ లీజు, అసైన్‌మెంట్ లేదా అమ్మకం రూపేనా బదిలీచేయుట కొరకు బహిరంగ వేలం లేదా కొటేషన్లు ఆహ్వానించుట లేదా ప్రజల నుండి టెండరు లేదా ప్రైవేట్ ట్రీటి కొరకు ప్రకటన ప్రచురణ తేదికి ముందు తేదీ వరకు బ్యాంకుచే వెచ్చించిన ఖర్చులు మరియు వ్యయాలతోపాటు దానిపై తగిన వడ్డీతో తేది 11.08.2021 నాటి డిమాండ్ నోటీసులో సూచించిన బకాయి మొత్తాలను ఒకవేళ మీరు చెల్లించినట్లైతే, షెడ్యూలులో పేర్కొన్న ఆస్తి అమ్మకం కొరకు ఏ విధమైన తదుపరి చర్య తీసుకోబడదు. (చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం విడిపించుకొను హక్కులు కలిగియుంటారు)

ఆస్తి యొక్క షెడ్యూలు

నర్సారావుపేట మున్సిపల్ పరిధిల్లోని ఏరియా, పాత వార్డు నం.4, కొత్త వార్డు నం.12, సర్వే నం.లు డి.నం.322/డి, 323/బిఎ, 322/ఏ పూర్తి విస్తీర్ణం 2031-48చ.గ.ల సైటు వద్ద గల ఆస్తి యొక్క మొత్తం భాగం మరియు సరిహద్దులు: తూర్పు: శారదాంబ థియేటర్ మరియు మిరియాల వేంకటేశ్వర్లు యొక్క కుమారులు ఆస్తి, దక్షిణం: 40అ.ల వెడల్పు మున్సిపల్ బజార్, పడమర: మున్సిపల్ బజార్, ఉత్తరం: దవల సావమ్మ & ఇతరుల ఆస్తి, తూర్పు: సాయిసుధ కన్‌స్ట్రక్షన్స్ కు చెందిన బఫర్ జోన్, ఉత్తరం: సాయిసుధ కన్‌స్ట్రక్షన్స్ కు చెందిన బఫర్ జోన్.
'సిరి ఎస్టేట్స్'అపార్టుమెంట్, మొదటి అంతస్తులో, ప్లింత్ ఏరియా విస్తీర్ణం 1525చ.అ.లు, 48.08చ.గ.ల విస్తీర్ణంతో శ్రీ రామిశెట్టి శ్రీనివాస రావుకు చెందిన విడదీయలేని మరియు సూచించని ఆస్తి.
ఫ్లాట్‌కు సరిహద్దులు: తూర్పు: గ్రౌండ్ లో ఒపెన్ ఏరియా, దక్షిణం: గ్రౌండ్ లో ఒపెన్ ఏరియా, పడమర: ఈ ఫ్లాట్ & ఫ్లాట్ నం.205 మధ్య గ్రౌండ్‌లో ఒపెన్ ఏరియా, ఉత్తరం: ఉమ్మడి కారిడార్.

తేది: 14.06.2022
ప్రదేశం: గుంటూరు

అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

'అగ్నిపథ్' వద్దు

దేశవ్యాప్తంగా ఆందోళనలు

తీవ్రంగా వ్యతిరేకిస్తున్న నిపుణులు

బీహార్‌లోని ముజఫర్‌పూర్ పట్టణంలో బుధవారం భారీఎత్తున జరిగిన ఆందోళన

న్యూఢిల్లీ : సైనిక దళాల్లో నియామకాల కోసం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన అగ్నిపథ్ పథకానికి దేశవ్యాప్తంగా వ్యతిరేకత వెల్లువెత్తుతోంది. అగ్నిపథ్‌కు వ్యతిరేకంగా బుధవారం దేశవ్యాప్తంగా ఆందోళనలు జరిగాయి. ఆ పథకంతో కేంద్ర ప్రభుత్వం తమని మోసగించాలని మోడీ సర్కారు చూస్తోందని యువత ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. బీహార్‌లోని ముజఫర్‌పూర్, బుక్సార్ పట్టణాల్లో బుధవారం భారీఎత్తున ఆందోళన జరిగింది. నాలుగేళ్ల తరువాత ఏం చేయాలని ఆందోళనల్లో పాల్గొన్న యువకులు ప్రశ్నించారు. 'కేవలం నాలుగేళ్ల సర్వీసు అంటే మనం ఆ తరువాత ఇతర ఉద్యోగాల కోసం వెతుకోవాల్సి ఉంటుంది' అని యువకుడు గుల్షన్ కుమార్ చెప్పాడు. మరో యువకుడు శివమ్ కుమార్ మాట్లాడుతూ 'నేను రెండేళ్ల నుంచి ఆర్మీ రిక్రూట్‌మెంట్ కోసం సిద్ధపడుతున్నాను. రన్నింగ్‌తోపాటు శారీరకంగా నన్ను నేను సిద్ధం చేసుకుంటున్నాను. ఇప్పుడు నాలుగేళ్లకు మాత్రమే ఉద్యోగం చేయాలా? అని ప్రశ్నించాడు. సైనికులకిచ్చే జీతభత్యాలు, పెన్షన్ల బిల్లును తగ్గించుకునేందుకు అగ్నిపథ్‌ను బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చింది. పదిహేడున్నర నుంచి 21 ఏళ్ల లోపు వయసున్న 45 వేల మందిని నాలుగేళ్ల కాలానికి సైన్యంలోకి తీసుకుంటారు. నాలుగేళ్లు ముగిసిన తరువాత 75 శాతం మందికి రూ.11 లక్షల నుంచి రూ.12 లక్షల ప్యాకేజీ ఇచ్చి, పంపివేస్తారు. ఈ పథకాన్ని పలువురు మాజీ సైనికాధికారులు, నిపుణులు, ప్రముఖులు విమర్శిస్తున్నారు. సైన్యం పోరాట స్ఫూర్తిని దెబ్బతీస్తుందని వ్యాఖ్యానిస్తున్నారు. సర్వీస్ కాలాన్ని కనీసం ఏడేళ్లకు పెంచాలని, తీసుకున్న వారిలో కనీసం 50 శాతం మందిని పూర్తి కాలం కొనసాగించాలని మేజర్ జనరల్ (రిటైర్డ్) బిఎస్ ధోనోవా ట్వీట్ చేశారు. సైనిక దళాలను ఆర్థిక కోణంలో చూడవద్దని సీనియర్ ఆర్మీ అధికారి మేజర్ జనరల్ యష్ మోర్ విజ్ఞప్తి చేశారు. 'ఖజానాకు ఆదా చేసిన డబ్బు నుంచి సైనిక జీవితం, వృత్తిని అంచనా వేయలేం' అని ట్వీట్ చేశారు. కేంద్ర మంత్రి, మాజీ ఆర్మీ చీఫ్ జనరల్ వికె సింగ్‌ను ప్రశ్నించగా, 'దీని గురించి నా వద్ద పెద్దగా సమాచారం లేదు. పథకం అమలయ్యే వరకూ దీనిపై స్పష్టత రాదు' అని సమాధానం ఇచ్చారు.

దేశవ్యతిరేక పథకాన్ని వెంటనే రద్దు చేయండి



'ప్రొఫెషనల్ ఆర్మీని పెంచడానికి బదులుగా మోడీ ప్రభుత్వం పెన్షన్ డబ్బును ఆదా చేయడానికి 'కాంట్రాక్ట్ సైనికులను'ను ప్రతిపాదించింది. 3 లేదా 5 ఏళ్ల తరువాత ఇతర అవకాశాలు లేకపోవడంతో ఈ శిక్షణ పొందిన కాంట్రాక్ట్ సైనికులు ప్రైవేట్ సైన్యానికి సేవ చేస్తారు. దేశ వ్యతిరేక పథకాన్ని వెంటనే రద్దు చేయండి' అని సీతారాం ఏచూరి ట్వీట్ చేశారు.

మళ్లీ 8 వేలకుపైగా కొత్త కేసులు

న్యూఢిల్లీ : దేశంలో మరోసారి ఎనిమిదివేలకుపైగా కరోనా కేసులు నమోదయ్యాయి. మంగళవారం నాటి కేసుల కన్నా 33 శాతం అధికమని కేంద్ర ఆరోగ్య శాఖ తెలిపింది. గత 24 గంటల్లో 8,822 కరోనా కేసులు నమోదయ్యాయని, 15 మంది మరణించారని బుధవారం విడుదల చేసిన బులెటిన్‌లో పేర్కొంది. క్రితంరోజు కేసుల 6,594గా ఉందని, ప్రస్తుతం పాజిటివిటీ రేటు 2 శాతానికి చేరిందని వివరించింది. మహారాష్ట్రలో అత్యధికంగా 2,956 కేసులు రాగా, కేరళ నుండి 1,986, ఢిల్లీ నుంచి 1,118 కేసులు నమోదయ్యాయి. ఇప్పటివరకూ 4.32 కోట్ల మందికి పైగా వైరస్ బారినపడ్డారు. యాక్టివ్ కేసులు 53,637కి చేరగా, మొత్తం కేసుల్లో వాటి వాటా 0.12 శాతానికి పెరిగింది. మొత్తం మరణాల సంఖ్య 5.24 లక్షలకి పెరిగింది.

ఈస్ట్ కోస్ట్ రైల్వే
ఇ-టెండరు ప్రకటన నెం. SNTPVSKPOT02226 EIML, తేది. 10.06.2022
పని పేరు: ఈస్ట్ కోస్ట్ రైల్వే, వాల్తేరు డివిజన్‌లోని మెయిన్ లైను యొక్క 06 స్టేషన్లు (పూండి, నౌపడ, తిలారు, కోటబొమ్మాళి, దూసి మరియు పొందూరు) వద్ద ఎలక్ట్రానిక్ ఇంటర్ లాకింగ్ సిస్టం రీప్లేస్‌మెంట్ చేయుట.
సుమారు పని విలువ: ₹ 13,84,68,516/-, బయానా: ₹ 8,42,400/-, పని పూర్తి చేయు కాలం: 12 నెలలు.
టెండరు తెరచు / ముగింపు తేదీ & సమయం: 01.07.2022న 1200 గంటలకు
ఇందుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు ఇ-టెండర్లకు సంబంధించి పోస్టు / కొరియర్ / ఫ్యాక్స్ లేదా స్వయంగా తమ సంస్థ లెటర్ హెడ్స్ పైన, సకాలంలో అందుకున్నట్లు పంపినప్పటికీ అంగీకరించబడవు. అట్టి అన్ని మాన్యువల్ ఆఫర్లు చెల్లుబాటు కానివిగా పరిగణించబడతాయి మరియు ఎలాంటి పరిశీలన లేకుండానే తిరస్కరించబడతాయి.
పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు http://www.ireps.gov.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి.
సూచన: విశ్వసనీయ టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించి ఏవైనా మార్పులు/సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి 7 (ఏడు) రోజులు ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సలహాఇవ్వడమైనది.
డిప్యూటీ చీఫ్ సిగ్నల్ & టెలికాం ఇంజినీరు (ప్రాజెక్ట్సు) విశాఖపట్నం
PR-32/CF/22-23

కాంగ్రెస్ కార్యాలయంలోకి ఢిల్లీ పోలీసులు

- నిరసనగా రాజ్‌భవన్ల ముట్టడికి పిలుపు
- మూడో రోజూ ఇడి ముందు హాజరైన రాహుల్
- బిజెపి ప్రైవేటుసైన్యంలా పోలీసులు : నేతల ఆగ్రహం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఎఐసిసి కార్యాలయంలోకి వస్తున్న పోలీసులు, అడ్డుకుంటున్న కాంగ్రెస్ కార్యకర్తలు

కాంగ్రెస్ కార్యకర్తలను ఎఐసిసి కార్యాలయంలోకి వెళ్లకుండా పోలీసులు అడ్డుకోవడం, ఆపై కార్యాలయంలోనే కాంగ్రెస్ నేతలను అరెస్ట్ చేయడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. రాహుల్ గాంధీ మూడో రోజూ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) ముందు హాజరయ్యారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ బుధవారం కూడా ఆందోళన కొనసాగించింది. అక్బర్‌రోడ్డు వద్ద ఎఐసిసి ప్రధాన కార్యాలయం ముందు ఢిల్లీ పోలీసులకు, కాంగ్రెస్ నేతలకు మధ్య వాగ్వివాదం జరిగింది. ఎఐసిసి కార్యాలయ గేట్లు బద్దలు కొట్టి పోలీసులు కార్యాలయంలోకి చొచ్చుకెళ్లి, తమ నేతలను అరెస్ట్ చేసినట్లు కాంగ్రెస్ విమర్శించింది. ఈ పరిణామంపై పార్టీ అధికార ప్రతినిధి రణ్‌దీప్ సింగ్ సూర్జేవాలా తీవ్రంగా స్పందించారు. అసలు పార్టీ కార్యాలయంలోకి పోలీసులు ఎలా వస్తారని నిలదీశారు. పోలీసులు గూండాల్లా ప్రవర్తించారని మండిపడ్డారు. ఇదిలావుండగా, పోలీసులు ఎఐసిసి కార్యాలయంలోకి వెళ్లి లాఠీఛార్జ్ చేయలేదని, పోలీసులు ఎలాంటి బలప్రయోగం చేయడం లేదని స్పెషల్ సిపి (ఎల్‌అండ్ఒ) ఎస్పీ హుడా చెప్పారు. తమతో సహకరించాలని మాత్రమే చెప్పామని అన్నారు. పోలీసుల తీరును నిరసిస్తూ గురువారం రాజ్‌భవన్ల ముట్టడికి ఎఐసిసి పిలుపునిచ్చింది. రాహుల్ గాంధీని ఈడి వరుసగా మూడోరోజు కూడా విచారించడంపై ఢిల్లీలో నిరసనల్లో పాల్గొన్న సుమారు 800 మంది కాంగ్రెస్ కార్యకర్తలను పోలీసులు బుధవారం నిర్బంధించారు. నిషేధ ఉత్తర్వులను ఉల్లంఘించారంటూ ఎఐసిసి కార్యాలయం వద్ద నిరసన తెలిపిన వారిని అరెస్టు చేసి, బస్సుల్లో తరలించారు. రాహుల్ గాంధీపై ఇడి చర్య మోడీ కక్షసాధింపు చర్యలకు నిదర్శనమని కాంగ్రెస్ సీనియర్ నేతలు అశోక్ గెహ్లాట్, భూపేష్ బాఘేల్, మల్లికార్జున్ ఖర్గే, రణదీప్ సూర్జేవాలా విమర్శించారు. ఎఐసిసి కార్యాలయంలోకి నేతలు ప్రవేశించడాన్ని ఢిల్లీ పోలీసులు నిషేధించడంపై ఛత్తీస్‌గఢ్ సిఎం బఘేల్ ఆందోళన వ్యక్తం చేశారు. 'మేము ఉగ్రవాదులమా ఏంటి? మమ్మల్ని చూసి ఎందుకు భయపడుతున్నారు? నేతలు, కార్యకర్తలపై పోలీసుల్ని ఎందుకు ప్రయోగిస్తున్నారు?' అంటూ కాంగ్రెస్ లోక్‌సభ పక్ష నేత అధిర్ రంజన్ చౌదరి ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయానికి వెళ్తుంటే ఎలాంటి కారణాలు లేకుండా తనను అరెస్టు చేయడం, కాంగ్రెస్ హెడ్ క్వార్టర్స్‌లోకి పోలీసులు బలవంతంగా చొచ్చుకుపోవడంపై సచిన్ పైలట్ మండిపడ్డారు. 'అసలు పోలీసులు ఎలా ప్రతిపక్ష పార్టీ (కాంగ్రెస్) కార్యాలయంలోకి ప్రవేశించి కార్యకర్తలను చితకబాదుతారు? ఇలాంటివి గతంలో ఎప్పుడూ జరగలేదు" అని ఆయన విమర్శించారు. ఢిల్లీ పోలీసులు బిజెపి ప్రైవేటు సైన్యంగా వ్యవహరిస్తున్నారని కాంగ్రెస్ ఎంపి కార్తీ చిదంబరం పేర్కొన్నారు. పోలీసులు పార్టీ ప్రధాన కార్యాలయంలోకి చొచ్చుకుపోతున్న వీడియోను ఆయన ట్విట్టర్‌లో షేర్ చేశారు.

స్పెయిన్ విదేశాంగ మంత్రితో జైశంకర్ భేటీ

న్యూఢిల్లీ : స్పెయిన్ విదేశాంగ మంత్రి జోసే మాన్యూల్ అల్బారెస్ బ్యూనోతో కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్ బుధవారం న్యూఢిల్లీలో సమావేశమయ్యారు. రక్షణ, వాణిజ్యం, సాంస్కృతిక రంగాల్లో ద్వైపాక్షిక సహకారంపై ఇరు దేశాల మంత్రులు విస్తృతంగా చర్చించారు. రష్యా-ఉక్రెయి న్ సంక్షోభం గురించి చర్చలు జరిపినట్లు సమాచారం. ద్వైపాక్షిక సంబంధాలను సమీక్షించడానికి, వాణిజ్యం, రక్షణ, సైన్స్, సాంకేతిక, వాతావరణ మార్పుల తో సహా అనేక రంగాల్లో ఇరుదేశాల భాగస్వామ్యాన్ని లోతుగా అధ్యయనం చేయడానికి ఈ చర్చలు ఒక అవకాశంగా ఉంటాయని కేంద్రం తెలిపింది.

ANGEL ONE LIMITED
Regd. Off: G-1, Akruti Trade Centre, MIDC, Road No. 7, Andheri (E), Mumbai-93.
SEBI Registration No (Stock Broker): INZ000161534

PUBLIC NOTICE

TRADE NAME	AP NAME	BSE REG NO.	MCX REG NO.	REGD ADDRESS OF AP
THOTA LAKSHMI DURGA	THOTA LAKSHMI DURGA	AP01061201126761	MCX/AP/148539	House Number 6-147 China Panja Veedhi Mangalagiri Mangalagiri Guntur 522503 Andhra Pradesh

This is to inform/confirm that we have discontinued our Business Relations with the above mentioned Authorized Persons. Clients and General Public are warned against Dealing in with them in his/their capacity as our Authorized Persons and we hereby confirm that we will not be liable in any manner for any consequence of such dealings/deals.
Clients are requested to contact our centralized desk **022-3355 1111/4218/5454 or email us to support@angelbroking.com.**

For ANGEL ONE LTD
Sd/-
Authorised Signatory

Date : 16.06.2022
Place : Andhra Pradesh

ICICI Home Finance

కార్పొరేట్ కార్యాలయం: ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి టవర్, అందేరి - కుర్లా రోడ్, అందేరి (ఈస్ట్), ముంబాయి-400059, ఇండియా
శాఖ కార్యాలయం: ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, సుప్రియ టవర్స్, 1వ అంతస్తు, డో.నెం. 5-37-155, 4/15 బ్రాడీపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522002.
శాఖ కార్యాలయం: ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, 2వ అంతస్తు, 40-1-129/1, ఆర్‌సిసి బిల్డింగ్, మహాత్మా గాంధీ రోడ్డు, చంద్రమౌళీపురం, విజయవాడ-520010.

[రూల్ 8(6)కు నిబంధన చూచుట]

స్థిరాస్తుల విక్రయం కొరకు నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నిబంధనతో చదువుతూ ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల విక్రయం కొరకు ఇ-వేలం విక్రయం నోటీసు.
సెక్యూర్డ్ క్రెడిటార్‌కు దిగువ వివరించిన తనాఖపెట్టిన/చార్జ్‌చేసిన స్థిరాస్తిని, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి ద్వారా భౌతికంగా స్వాధీనం చేసుకొని "ఏది ఎక్కడ ఉందో", "ఆ పద్ధతిన" మరియు "ఏది ఏమైనా ఆవిధంగా" విక్రయించబడునని సాధారణ ప్రజానీకం మరియు ప్రత్యేకంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇక్కడ నోటీసు ఇవ్వడమైనది, సంక్షిప్త వివరాల ప్రకారం దిగువ ఇవ్వబడినాయి;

క్ర. సం	రుణగ్రహీత(లు)/సహ రుణగ్రహీతలు/హామీదారులు/ చట్టబద్ధ వారసులు. లోను ఖాతా నం.	తెలిసిన రుణభారాలతో సెక్యూర్డ్ అస్సెట్(ల) వివరాలు, ఏవైనా	మొత్తం బకాయిలు	రిజర్వ్ ధర బయానా మొత్తం	ఆస్థి తనిఖీ తేది మరియు సమయం	వేలం తేది & సమయం
(A)	(B)	(C)	(D)	(E)	(F)	(G)
1.	కొల్లూరు పద్మావతి (రుణగ్రహీత) కొల్లూరు పవన్ కుమార్ (సహ-రుణగ్రహీత) లోను ఖాతా నం. NHVJW00001275104	ఫ్లాట్ నెం. 01, 2వ అంతస్తు, "సూర్య ఎస్టేట్స్ కాంప్లెక్స్", టి.ఎస్.నెం. 304, డో.నెం. 5-87-96, పాత వార్డు నెం. 02, కొత్త వార్డు నెం. 03, బ్లాక్ నెం. 01, మూల్యాంకనం నెం. 04710, ఎస్.సి.నెం. 90961, లక్ష్మీపురం మెయిన్ రోడ్డు, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్.	రూ. 93,27,897/- (7-జూన్-2022 నాటికి)	Rs. 80,40,000/- Rs. 8,04,000/-	28th June, 2022 11:00 AM-03:00 PM	30th June, 2022 02:00-03:00 PM
2.	పి. శ్రీనివాసరావు (రుణగ్రహీత) లోను ఖాతా నం. NHOGE00000815562	ఓ.ఆర్‌ఓ.ఎస్.నెం- 165, డో.నెం. 5-313, బజాజ్ సర్వీస్ స్టేషన్, అల్లూరి సీతా రామరాజు వీధి, ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్, ప్రకాశం జిల్లా, ఎ.పి., పిన్ కోడ్: 523001.	రూ. 39,92,196.90/- (7-జూన్-2022 నాటికి)	Rs. 60,00,000/- Rs. 6,00,000/-	28th June, 2022 11:00 AM-03:00 PM	30th June, 2022 02:00-03:00 PM

మా వేలం ఏజెన్సీ ఆక్షన్ టైగర్ వెబ్‌సైట్ (URL Link-https://sarfaesi.auctiontiger.net/EPROC/) మీద ఆన్‌లైన్ వేలం నిర్వహించబడును. జూన్ 29, 2022న సా.5.00 గం.లలోపు వరకు తదుపరి వడ్డీతో మొత్తం బకాయిలు చెల్లించుటకు తనాఖదారులు/నోటీసు ఇవ్వడమైనది లేకపోతే ఈ సెక్యూర్డ్ అస్సెట్స్ పైన షెడ్యూల్ ప్రకారం విక్రయించబడును.
కాగోరు బిడ్డర్(లు) బయానా (ఇఎండి) ఆర్‌టిజిఎస్/డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) (కాలమ్న్ ఇ చూచుట) ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, సుప్రియ టవర్స్, 1వ అంతస్తు, డో.నెం. 5-37-155, 4/15 బ్రాడీపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522002 లేదా జూన్ 29, 2022న సా.04:00 గం.లలోపు దాఖలు చేయాలి. దయచేసి గమనించండి, కాగోరు బిడ్డర్(లు) ఒకవేళ పైన పేర్కొన్న సమయం ప్రకారం వారి ఆఫర్ దాఖలు చేయనట్లయితే అప్పుడు టెండర్ డాక్యుమెంట్‌ల యొక్క సంతకంచేసిన కాపీ ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, సుప్రియ టవర్స్, 1వ అంతస్తు, డో.నెం. 5-37-155, 4/15 బ్రాడీపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522002 లేదా జూన్ 29, 2022న సా.05:00 గం.లలోపు దాఖలు చేయాలి. బయానా డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) "ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్-ఆక్షన్" పేరిట ఏదైనా జాతీయ/షెడ్యూల్డ్ బ్యాంక్ నుండి గుంటూరు వద్ద చెల్లించాలి.
తనిఖీకి సంబంధించిన ఏదైనా తదుపరి వివరణలకు, వేలం నియమాలు మరియు షరతులు లేదా టెండర్ల దాఖలు, 7021072869 మీద ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌ను దయచేసి సంప్రదించండి.
అధీకృత అధికారి ఎలాంటి కారణం చూపకుండా అన్ని బిడ్‌లు లేదా ఏదైనా తిరస్కారం చేసే హక్కు కలదు. విక్రయం వివరాణత్మక నియమాలు మరియు షరతులు, https://www.icicihfc.com/ దయచేసి చూడండి..

తేది: జూన్ 16, 2022
ప్రదేశం: గుంటూరు, ప్రకాశం

అధీకృత అధికారి
ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

యుపి కూల్చివేతలపై నేడు సుప్రీం విచారణ

న్యూఢిల్లీ : ఉత్తరప్రదేశ్‌లో ఇటీవల చోటుచేసుకున్న హింసాత్మక ఘటనల్లోని నిందితుల ఆస్తులను ఇకపై ధ్వంసం చేయరాదంటూ యుపి ప్రభుత్వాన్ని ఆదేశించాలని ముస్లిం సంస్థ జమైత్ ఉలేమా-ఇ-హింద్ కోరుతున్న పిటిషన్లపై సుప్రీం కోర్టు గురువారం విచారించనుంది. ముందస్తుగా ఎలాంటి నోటీసులు జారీ చేయకుండా, ఇటువంటి విధ్వంస చర్యలు చేపట్టరాదని ఆ సంస్థ తన పిటిషన్‌లో పేర్కొంది. యుపిలో దమనకాండను పరిగణనలోకి తీసుకుని చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రధాన న్యాయమూర్తి ఎన్.వి.రమణను పలువురు మాజీ న్యాయమూర్తులు, న్యాయవాదులు కోరిన నేపథ్యంలో జస్టిస్ ఎ.ఎస్.బొపన్న, జస్టిస్ విక్రమ్ నాథ్‌లతో కూడిన వెకేషన్ బెంచ్ దీనిపై విచారణ జరపనుంది. ఈ విషయంలో గత విచారణ అనంతరం కొన్ని కొత్త పరిణామాలు చోటు చేసుకున్నాయని, వాటిపై ఈ కోర్టు దృష్టి పెట్టాల్సిన అవసరం వుందని తాజా పిటిషన్లు పేర్కొన్నాయి. హింసకు పాల్పడిన నిందితుల ఇళ్లను కూల్చివేస్తామని స్వయంగా ముఖ్యమంత్రే మీడియాలో చెప్పారని ఆ పిటిషన్లు పేర్కొన్నాయి. ఇటువంటి చట్టయేతర చర్యలను చేపట్టడం, పైగా ఈ విషయాన్ని సుప్రీం కోర్టు విచారిస్తున్న సమయంలో చేపట్టడం సహజ న్యాయ నిబంధనలకు విరుద్ధమని ఆ పిటిషన్ పేర్కొంది.

ఉసురు తీసిన మ్యాన్‌హోల్

(మొదటిపేజీ తరువాయి)

అస్వస్థకు గురయ్యాడు. స్విమ్స్ అత్యవసర విభాగంలో చికిత్స పొందుతూ మహేష్ మృతి చెందాడు. కాగా, మ్యాన్‌హోల్స్‌ను శుభ్రం చేసేందుకు దిగిన ఘటనలో 2008లో ఒకరు, 2011లో మరొకరు మృతి చెందాడు.

రూ.5 లక్షల చొప్పున పరిహారం ప్రకటించిన మేయర్, మున్సిపల్ కమిషనర్

ఆర్ముగం, మహేష్ కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారాన్ని మేయర్ డాక్టర్ శిరీష, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అనుపమ అంజలి ప్రకటించారు. సచివాలయ వార్డు అమ్యూనిటీని, మున్సిపల్ ఎఇని సస్పెండ్ చేస్తున్నట్లు మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు.

రూ.50 లక్షల పరిహారం ఇవ్వాలని రుయా వద్ద సిఐటియు ధర్నా

మృతుల కుటుంబానికి రూ.50 లక్షల చొప్పరన పరిహారం ఇవ్వాలని, రుయాలో చికిత్స పొందుతున్న కూలీకి మెరుగైన చికిత్స అందించాలని డిమాండ్ చేస్తూ రుయా ఆస్పత్రి ఎదుట సిఐటియు ఆధ్వర్యాన ధర్నా జరిగింది. మ్యాన్‌హోల్స్‌ను ఆధునిక యంత్రాలతో శుభ్రం చేయించాల్సి ఉన్నా కార్పొరేషన్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి విమర్శించారు.

మృతుల కుటుంబంలో ఒకరికి ప్రభుత్వోద్యోగం ఇవ్వాలి : ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్

మృతుల కుటుంబాలకు రూ.50 లక్షల చొప్పున పరిహారం చెల్లించాలని, మృతుల కుటుంబంలో ఒకరికి చొప్పున ప్రభుత్వోద్యోగం ఇవ్వాలని, మృతుల కుటుంబాలకు ప్రభుత్వం ఇల్లు నిర్మించి ఇవ్వాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరావు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

సహకార సంఘాల పెంపునకు కసరత్తు

(మొదటిపేజీ తరువాయి)

పాక్షికంగానే ఉన్నాయి. దీంతో, సహకార వ్యవస్థను కూడా వీటికి అనుసంధానం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. సహకార సంఘాలను పెంచితే నాబార్డు ద్వారా సహకార సంఘాలకు గిడ్డంగుల నిర్మాణానికి నిధులు పెద్ద ఎత్తున వచ్చే అవకాశాలు ఉన్నాయి. రాజకీయంగా గ్రామాల్లో ఎక్కువ మందికి రాజకీయ పదవులు కూడా వచ్చే అవకాశం ఉంది. అయితే, ఒక రైతు భరోసా కేంద్రానికి, మరో రైతు భరోసా కేంద్రానికి మధ్య కూడా దూరం ఎక్కువగా ఉండడం వల్ల రవాణా సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. ఈ దృష్ట్యా వీటిమధ్య దూరం తగ్గించి రెండు లేక మూడు ఆర్‌బికెల పరిధిలో ఒక సహకార సంఘాన్ని ఏర్పాటు చేయడం ద్వారా కనీసం నాలుగు వేల వరకు సహకార సంఘాలు ఏర్పాటుకు అవకాశం ఉన్నట్టు అధికార వర్గాలు తెలిపాయి. ఆర్‌బికెలకు గిడ్డంగుల నిర్మాణం భారీ వ్యయంతో కూడిన అంశమని, సహకార సంఘాల ద్వారా అయితే నాబార్డు నుంచి నిధులు తెచ్చుకునే అవకాశం ఉందని అంటున్నారు.

బరిలో ఉమ్మడి అభ్యర్థి

(మొదటిపేజీ తరువాయి)

దీన్ని తిరస్కరించారు. దేశంలో పేరుకు పోయిన బుల్డోజర్ రాజకీయాలను అడ్డుకునేందుకు అన్ని పార్టీలు ఏకం కావాలి. రాష్ట్రపతి అభ్యర్థి కోసం సంప్రదింపులు కొనసాగిస్తాం" అని మమతా బెనర్జీ పేర్కొన్నారు. ఇతర పార్టీలకు చెందిన ఇతర నేతల పేర్లను పరిశీలిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో పాల్గొనని టిఆర్‌ఎస్, బిజెడి వంటి పార్టీల గురించి మమత మాట్లాడుతూ, వారు ఈ సమావేశంలో పాల్గొనకపోవడం పెద్ద విషయమేమీ కాదన్నారు. హాజరుకాని పార్టీల నేతలకు ఇతర కార్యక్రమాలు ఉండి ఉంటాయని చెప్పారు. ఈ సమావేశంలో ఎన్‌సిపి నేతలు శరద్ పవార్, ప్రఫుల్ పటేల్, కాంగ్రెస్ నేతలు మల్లికార్జున ఖర్గే, జైరామ్ రమేష్, రణదీప్ సుర్జేవాలా, జెడిఎస్ నేతలు దేవెగౌడ, కుమార స్వామి, సమాజ్ వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్, పిడిపి చీఫ్ మెహబూబా ముఫ్తి, నేషనల్ కాన్ఫరెన్స్ నేత ఒమర్ అబ్దుల్లా, సిపిఎం ఎంపి ఎలమరం కరీం, సిపిఐ ఎంపి బినయ్ విశ్వం, డిఎంకె ఎంపి తిరుచ్చి శివ తదితరులు పాల్గొన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ, టిఆర్‌ఎస్, బిజెడి, శిరోమణి అకాలీదళ్ గైర్హాజరయ్యాయి. శరద్ పవార్ రేసులో ఆసక్తి చూపించకపోవడంతో.. ఫరూక్ అబ్దుల్లాతో పాటు గోపాలకృష్ణ గాంధీ పేర్లను పరిశీలిస్తున్నట్లు సమాచారం.

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్‌గా తెలిసినది, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో అమల్గామేట్ చేయబడినది & ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది) సిఐఎన్: L65110TN2014PLC097792
రిజిస్టర్డ్ ఆఫీస్: కెయంఆర్ టవర్స్, 8వ అంతస్తు, హర్రింగ్టన్ రోడ్, చెట్‌పేట్, చెన్నై-600031.
ఫోన్ : +91 44 4564 4000, ఫ్యాక్స్: +91 44 4564 4022

IDFC FIRST Bank

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద ప్రకటన

దిగువ రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్‌గా తెలిసినది, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో అమల్గామేట్ చేయబడినది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)** నుండి దిగువ పేర్కొన్న సెక్యూర్డ్ రుణాలను పొంది యున్నారు. దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతల రుణాలకు వారి సంబంధిత ఆస్తుల తాకట్టు ద్వారా హామీగా చూపబడినవి. ఆ విధంగా వారు సంబంధిత రుణ ఒప్పందాల నియమ& నిబంధనలు పాటించుటలో ఇర్రెగులర్ అయినందున, వారి రుణాలు ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం ఎన్‌పిఎగా వర్గీకరించబడినవి. **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్‌గా తెలిసినది, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో అమల్గామేట్ చేయబడినది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)**కి వారిచే బాకీయున్న మొత్తాలు దిగువ పట్టికలో మరింత స్పష్టంగా వివరించబడిన సదరు నోటీసుల ప్రకారం పేర్కొనబడినవి మరియు సదరు మొత్తాలను తదుపరి వడ్డీతో వర్తించబడును మరియు దానిని వారి సదరు తేదిల నుండి వర్తించు ఒప్పంద రేటు ప్రకారం చెల్లించవలెను.

క్ర. సం.	రుణ ఖాతా నెం.	రుణం రకం	రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలపేరు	సెక్షన్ 13(2) నోటీసు తేది	సెక్షన్ 13(2) నోటీసు ప్రకారం బాకీపడిన మొత్తం	ఆస్తి చిరునామా
1	10056621010, 10041423082 & 10041625545	ఇసిఎల్‌జిఎస్ డబ్ల్యుసిటిఎల్ మరియు భారత్ బ్యాంకింగ్ ఓడి-సెక్యూర్డ్ మరియు భారత్ బ్యాంకింగ్ డ్రాప్‌లైన్	1. మెసెర్స్ అమరావతి సూపర్ మార్కెట్ 2. ముప్పల అనిల్ కుమార్ 3. ముప్పల వెనుమధావి 4. భావన స్వరూపరాణి 5. భావన శ్రీనివాసరావు	06.06.2022	INR 1,13,02,236.00/-	ఆస్తి -1: అంశం 1: నివాస స్థలం యొక్క మొత్తం ఆ భాగం మరియు పార్శిల్ ఒక మేరకు ఎసి 0-05 సెంట్లు లేదా 2420 స్క్వేర్ యార్డ్స్ లో డో.నెం. 323, కొలకూరు గ్రామం, హోఫ్‌పేట గ్రామపంచాయతీ, దుగ్గిరాల సబ్-రిజిస్ట్రీ, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్, మరియు కట్టుదిట్టమైన: తూర్పు: జాయింట్ పాసేజ్ మొదలైనవి, పడమర: వల్లూరు శ్రీనివాసరావు యొక్క స్థలం, ఉత్తరం: సోమరోతు వీరయ్య యొక్క స్థలం మొదలైనవి, దక్షిణం: ఇరిగేషన్ కెనాల్. అంశం -2: నివాస స్థలం యొక్క మొత్తం ఆ భాగం మరియు పార్శిల్ ఒక మేరకు 115.5 స్క్వేర్ యార్డ్స్ (96.57 స్క్వేర్ మీ.) లో డో.నెం. 323 కొల్లకూరు గ్రామం, హోల్‌పేట గ్రామ పంచాయతీ, దుగ్గిరాల సబ్-రిజిస్ట్రీ, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్, మరియు కట్టుదిట్టమైన: తూర్పు: నల్లూరి భిక్షపతి యొక్క స్థలం, పడమర: సోమరోతు వీరయ్య యొక్క స్థలం, ఉత్తరం: గుంటూరు రోడ్డు, దక్షిణం: భావన స్వరూపరాణి యొక్క స్థలం. ఆస్తి -2: నివాస స్థలం యొక్క మొత్తం ఆ భాగం మరియు పార్శిల్ ఒక మేరకు 145.2 స్క్వేర్ యార్డ్స్ (121.96 స్క్వేర్ మీ.) తోపాటు బిల్డింగ్ మరియు షెడ్ బేరింగ్ డో.నెం. 7-379, ఆర్ఎస్. 256 మంగళగిరి, డిఓ. సబ్-రిజిస్ట్రీ, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్, మరియు కట్టుదిట్టమైన: తూర్పు: కటరి సుబ్బారావు యొక్క ఆస్తి, పడమర: కాళిదాసు యొక్క ఆస్తి, ఉత్తరం: మున్సిపల్ బజార్, దక్షిణం: మన్నెం తిరుపతమ్మ యొక్క ఆస్తి.

మిమ్ములను ఇందుమూలంగా కోరబడునది ఏమనగా, ఈ ప్రకటన తేది నుండి 60 రోజుల్లోగా వారి సంబంధిత తేదీల నుండి దానిపై ఒప్పంద రేటుతో వడ్డీ మరియు ఇతర ఖర్చులు, చార్జీలు మొ॥న వాటితో పై పట్టికలో చూపిన వివరాల ప్రకారం **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్‌గా తెలిసినది, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో అమల్గామేట్ చేయబడినది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)** వారికి బకాయి మొత్తాలను చెల్లించవలసిందిగా కోరబడుచున్నది, విఫలం చెందినచో, క్రింది సంతకందారు **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్‌గా తెలిసినది, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో అమల్గామేట్ చేయబడినది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)** వారి బకాయి మొత్తాలను రాబట్టుటకు ఇందు పై పేర్కొన్న తాకట్టుపెట్టిన ఆస్తులపై, SARFAESI చట్టం యొక్క సెక్షన్ 13(4) మరియు సెక్షన్ 14 క్రింద ప్రొసీడింగ్ ప్రారంభించెదరు. తదుపరి మీరు, అమ్మకం/ లీజు లేదా ఇతర రూపాల ద్వారా గాని సదరు సెక్యూర్డ్ అసెట్‌ను బదిలీచేయుట నుండి సదరు చట్టం యొక్క సెక్షన్ 13(13) క్రింద మీరు నిషేధింపబడినారు

సం/- అధీకృత అధికారి, ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్‌గా తెలిసినది, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో అమల్గామేట్ చేయబడినది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది).

తేది: 16.06.2022
ప్రదేశం: గుంటూరు, ఆంధ్రప్రదేశ్.